# నవ్వంటే జాబిల్లీ పువ్వంటే మల్లీ

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

శ్రీమతి.బాలసరస్వతి గారి పాట అని సరస్వతిగారు తెలియచేస్తున్నారు

నవ్వంటే జాబిల్లీ పువ్వంటే మల్లీ
నవ్వేటీ పూవంటే నా చిట్టీ తల్లీ
నా చిట్టీ తల్లీ
జో జో జో జో

దొంగా కళ్ళాలోనూ తొగలా రేకుల్లోనూ
తుమ్మెదలూ మెదలూ మళ్ళీ మళ్ళీ (2)

చిలిపీ కళ్ళూ రెండూ చెక్కిళ్ళూ నిండూ
ముంజేతీ కాటుకలూ
మల్లీ మల్లీ నా చిట్టీ తల్లీ
నా చిట్టీ తల్లీ (నవ్వంటే జాబిల్లీ)

కాకమ్మా మేకమ్మా కథ చెప్పినానూ

ఊ కొట్టే తానూ

రాకాసీ దోబూచీ రాకండా

కథ లల్లీనాను

వాళ్ళమ్మా ఆలాగూ వెళ్ళొచ్చే సరికీ

కళ్ళకాటుకలన్నీ చెక్కిళ్ళూ నిండూ

మళ్లీ మళ్లీ నా చిట్టీ తల్లి

నా చిట్టీ తల్లీ

నవ్వంటే జాబిల్లీ పువ్వంటే మల్లీ

నవ్వేటీ పూవంటే నా చిట్టీ తల్లీ

నా చిట్టీ తల్లీ

జో జో జో జో